ప్రజాశక్తి

బుధవారం 24 సెప్టెంబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కృష్ణా నదికి
పొంచి ఉన్న వరద ముప్పు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి..
- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కృష్ణా నదికి వరద ప్రమాదం పొంచి ఉందని, ఈ నెల 27న రెండో ప్రమాద సూచిక దాటే అవకాశం ఉన్నందున అధికారులందరూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కృష్ణా నదికి వరద స్థాయి పెరుగుతున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణానది తీర ప్రాంతంలో ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు గ్రామ స్థాయి లో ప్రజల అవగాహన కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసే శిబిరాలకు తరలించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రీహెబిటేషన్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించడం జరుగుతుందని సంబంధిత శాఖల జిల్లా, మండల ,గ్రామ జిల్లా స్థాయి అధికారులు ఉండాలని ఆదేశించారు. వరదల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకుని ఉండాలన్నారు. కరకట్ట డామేజ్ ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తాత్కాలిక ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులు ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలకు ఒక నెల ముందే నిత్యావసరాలు అందించేందుకు పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్లు బాపట్ల కలెక్టర్ కార్యాలయం - 9177530308, కొల్లూరు - 77948 94544, భట్టిప్రోలు - 8179886300, రేపల్లె - 9505322959, రెవెన్యూ డివిజన్ - 08648-293795 అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

మా వాదనను జనం అంగీకరించకపోతే..

రాజకీయాల నుంచి తప్పుకుంటా.: అన్నా

మెయిన్ 5లో

ఆశ పెట్టి..ముంచారు.!

- ఎల్ఎఫ్ వర్క్ యాప్ పేరుతో కోట్ల రూపాయల మేర మోసం
- ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలుగుచూసిన సైబర్ మోసం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సామాన్యుల నుంచి ఉద్యోగుల వరకు.. వారిలో ఉండే ఆశను తమ మోసానికి పునాదిగా వేసుకున్నారు సైబర్ నేరగాళ్లు.. ఎల్ఎఫ్ వర్క్ యాప్ పేరుతో కోట్ల రూపాయల మేర మోసానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలుగుచూసింది. తాము పెట్టిన కొద్దిపాటి పెట్టుబడికి రోజు వారీగా నగదు తమ బ్యాంక్ ఖాతాల్లో జమవుతాయని నమ్మినవారు తాము మోసపోయామని తెలుసుకొని గగ్గోలు పెడుతున్నారు.

బాధితుల కథనం ప్రకారం.. ఎల్ఎఫ్ ఆన్‌లైన్ వర్క్ ప్లాట్‌ఫారమ్ ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో సైబర్ నేరగాళ్లు యాప్‌ను ప్రమోట్ చేశారు. ఇందులో రెండు రకాల పెట్టుబడులు పెడితే రోజువారీ ఆదాయం వస్తుందని నమ్మించారు. రూ.15 వేలు పెట్టుబడి పెడితే.. ప్రతిరోజూ అందులో 10 శాతం రూ.1500 వస్తాయని, ఇలా 120 రోజుల కాలంలో మొత్తంగా రూ.లక్షా 80 వేల రాబడి వస్తుందని నమ్మించారు. రూ.35 వేల పెట్టుబడి పెడితే రోజువారీ ఆదాయం రూ.5,250, మొత్తం ఆదాయం రూ.6 లక్షలా 30 వేలు.. 120 రోజుల పాటు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తమ ఏజెంట్ల ద్వారా ప్రజలను నమ్మించారు. రైతులు, చిన్న వ్యాపారుల కోసం రూ 2,400 తమ యాప్‌లో పెట్టుబడి పెడితే రోజుకి రూ.72 చొప్పున 9 నెలలు ఇస్తామని ప్రచారం చేశారు. ఇలా రూ.6 వేలు, రూ.12 వేలు రకరకాల పెట్టుబడులతో వందల మందితో యాప్‌లో పెట్టుబడులు పెట్టించారు. ఇలా రూ.కోట్లలో వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా పెట్టుబడుల ద్వారా వచ్చే లాభాలలో 10 శాతం ఆంధ్రప్రదేశ్ ఎమర్జెన్సీ రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ఇవ్వబడుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఐసిఐసిఐ బ్యాంక్ పర్యవేక్షిస్తూ.. సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు.

తాము ఒక్కసారి డబ్బులు యాప్‌లో జమ చేస్తే రోజు వారీగా తమ ఆదాయం బ్యాంకు ఖాతాలో జమవుతాయనే ఆశతో అనేక మంది ఎల్ఎఫ్ వర్క్ మనీ యాప్ ఉచ్చులో చిక్కుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల, వేటపాలెం, పర్చూరు, ఇంకొల్లు, నాగులుప్పలపాడు తదితర ప్రాంతాల నుంచి యాప్ బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తాము మోసపోయిన వైనం గురించి చెబుతున్నారు. ఈ యాప్ నిర్వాహకులు చీరాల, ఇంకొల్లులో కార్యాలయాలు కూడా ఏర్పాటు చేశారు.

ఎల్ఎఫ్ వర్క్ యాప్ ప్రాంతీయ మేనేజర్‌గా పరిచయం చేసుకున్న తూతిక నాగాంజనేయులు అనే వ్యక్తి చీరాల రామాపురంలోని ఓ రిసార్ట్‌లో ఇటీవల డిపాజిటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. మంచి విందు ఇచ్చి.. తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం వచ్చేలా చేస్తానని చెప్పడంతో నమ్మినవారు తమతో పాటు తమకు తెలిసిన వారితో కూడా ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టించినట్లు చెబుతున్నారు. ముందుగా యాప్‌లో పెట్టిన పెట్టుబడికి కొందరికి నగదు జమ కావడంతో పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టారు.

ఈ యాప్ విషయం ఒకరి ద్వారా మరొకరికి విస్తృతంగా ▶ 2లో

వ్యవసాయాన్ని
లాభసాటిగా చేయడమే లక్ష్యం

- అనుబంధ రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- 15 శాతం వృద్ధి రేటు సాధనకు ప్రణాళికలు
- అధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ పి.రాజాబాబు దిశానిర్దేశం చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా ఈ సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంతో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వ్యవసాయం, అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ, పశుసంవర్ధక, మైక్రో ఇరిగేషన్, సహకార, ప్రకృతి వ్యవసాయం, మత్స్య శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటే లక్ష్యం సాధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి.. లక్ష్య సాధనకు కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనుకూలంగా ఉండి నిరుపయోగంగా ఉన్న భూమిని సాగులోకి తీసుకువచ్చేందుకు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాలికను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకూ ఖర్చు తగ్గించి.. ఉత్పత్తి పెంచేలా తదనుగుణంగా అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ యాంత్రీకరణలో భాగంగా రైతుల అవసరాలకు అనువైన యంత్రాలను గుర్తించాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్‌లో ఎంపిక చేసి ఆ మండలాల్లో రైతుల అవసరాలను గుర్తించి వ్యవసాయం, అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామస్థాయిలో రైతులు ప్రకతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా మరింత కషి చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, ఈ పంటల అభివృద్ధిపై రైతులను ప్రోత్సహించాలన్నారు. ఇందుకు కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయాలని సూచించారు. జిల్లాలో సూక్ష్మ సేద్యం విధానాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక లక్షా 6 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం విధానాన్ని అమలు చేస్తుండగా, మరో 1.01 లక్షల హెక్టార్లలో ఈ విధానాన్ని అమలు చేయటానికి అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రానున్న 2, 3 సంవత్సరాల్లో లక్ష హెక్టార్లలో సూక్ష్మ సేద్యం ▶ 2లో



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఆయకట్టు రైతులు

కారుమంచి మేజర్ కాలువ
పునర్నిర్మాణం చేపట్టాలి

- కలెక్టరేట్ వద్ద ఆయకట్టు రైతుల ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కారుమంచి మేజర్ కాలువ పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆయకట్టు రైతులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు మంగళవారం ప్రకాశం భవన్ వద్ద ఛలో కలెక్టరేట్ నిర్వహించారు. కారుమంచి మేజర్ కాలువ డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు పాలడుగు వెంకటనారాయణ నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు రైతు నాయకులు మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా 20 గ్రామాల పరిధిలో 18 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్న పంట కాలువను మధుకాన్ గ్రానైట్ యాజమాన్యం 25 అడుగులు ఆక్రమించి, అక్రమ తవ్వకాలు చేపట్టడంలో కాలువ కుదించుకుపోయిందని విమర్శించారు. 2023లో క్వారీ యాజమాన్యం అప్పటి ప్రభుత్వానికి ఓ వినతిపత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. కట్ట కూలిన ప్రాంతాన్ని తమకు అప్పగిస్తే కాలువ వెళ్లే మార్గాన్ని మార్చి కొత్తగా కాలువను తమ ఖర్చులతో పునరుద్ధరిస్తామని ప్రతిపాదించినట్లు.. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించినట్లు పేర్కొన్నారు. దీంతో క్వారీ యాజమాన్యం ఇప్పటికే క్వారీలో అనుమతించిన దానికంటే ఎక్కువ లోతులో అదీ బఫర్ జోన్ నిబంధనలను ఉల్లంఘించి ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న ▶ 2లో

ఆశ పెట్టి..ముంచారు.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారమైంది. దీంతో వందల సంఖ్యలో ప్రజలు యాప్‌లో నగదు చెల్లించారు. ఇలా చెల్లించిన వారిలో ఉద్యోగులు, ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు, చిరు వ్యాపారులు ఉన్నారు. ప్రారంభంలో యాప్ ద్వారా తిరిగి వస్తున్న మొత్తాన్ని ప్రతి మంగళ, బుధ, గురువారాల్లో విత్ డ్రా చేసుకునే అవకాశం ఇచ్చారు. తరువాత ఈ వారం యాప్‌లో నగదు పెడితే మరుసటి వారం తీసుకునే వీలు కల్పించారు. దీంతో అధిక సంఖ్యలో ఇందులో నగదు డిపాజిట్ చేశారు. ఇలా యాప్‌లో పెట్టుబడి పెట్టిన వారికి రూ.50 వేల వరకు జమ అయినట్లు యాప్‌లో చూయించడంతో కొందరు అత్యాశకు పోయి.. ఇంట్లో ఉన్న బంగారం సైతం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి పెద్ద మొత్తాల్లో యాప్‌లో జమ చేశారు.

కానీ కొద్ది రోజులుగా తమ ఖాతాల్లో నగదు జమయినట్లు చూపిస్తుందే తప్ప అవి విత్‌డ్రా అవకపోవడంతో పెట్టుబడులు పెట్టిన వారు ఖంగుతిన్నారు. యాప్ కూడా పనిచేయడం లేదు. తాము మోసపోయామని గ్రహించిన బాధితులు గత రెండు రోజులుగా ఒక్కొక్కరూ బయటకు వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. స్థానికంగా సమావేశాలు పెట్టి.. ఈ యాప్ గురించి ప్రచారం చేసి అందరి చేత యాప్‌లో పెట్టుబడులు పెట్టించిన తిమ్మసముద్రం గ్రామానికి చెందిన తూతిక నాగాంజనేయులు గ్రామం విడిచి కుటుంబసభ్యులతో వెళ్లిపోయాడు.

ఇతర ప్రాంతాల్లో ఈ-యాప్ ద్వారా మోసపోయిన వారు ఫిర్యాదులు చేయడంతో యాప్ ద్వారా నగదు లావాదేవీలు జరిగిన బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేశారు. ఇలా చీరాల ప్రాంతంలో పలువురి ఖాతాలు నిలిచిపోయినట్లు చెబుతున్నారు. యాప్ సేవలు ప్రస్తుతం పూర్తిగా నిలిచిపోయాయి. ఇలా పెట్టుబడులు పెట్టిన వారు ఎవరికి కూడా ఈ యాప్ ఎవరు నిర్వహిస్తున్నారు అనే విషయం తెలియదు. ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టిన వారు తిమ్మసముద్రం గ్రామంలోనే సుమారు 500 మంది ఉన్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎల్‌ఎఫ్ వర్క్ యాప్‌లో వేల మంది కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. ఎల్‌ఎఫ్ వర్క్ యాప్ నిలిచిపోయిన క్రమంలో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు.

కారుమంచి మేజర్ కాలువ పునర్నిర్మాణం చేపట్టాలి..

(మొదటిపేజీ తరువాయి)

భూమిలోకి వచ్చి మరీ క్వారీయింగ్ చేసినట్లు తెలిపారు. ఇది కట్ట కూలిపోవటానికి ప్రధాన కారణమైందని విమర్శించారు. ఎపి రైతుసంఘ మండల కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ అండ వల్ల గ్రానైట్ యాజమాన్యం బరి తెగించిందన్నారు బఫర్ జోన్ దాటి 25 అడుగులు అక్రమ తవ్వకాలు చేపడితే అధికారులు, ప్రజాప్రతినిధులు గుడ్లప్పగించి చూసినట్లు ఆరోపించారు. పంటకాలువను ఏకంగా 25 అడుగులు పొడవునా ఆక్రమించడం వెనుక రాజకీయ అండదండలు ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రానైట్ యాజమాన్యం అక్రమ తవ్వకాల కారణంగా పడమర వైపు కాలువ 100 అడుగులు లోతుకు జారిందని వివరించారు. పివి.నారాయణ, ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల హామీలకు అనుగుణంగా ఎమ్మెల్యే విజయకుమార్ చొరవ చూపి కాలువ పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ. 2.63 కోట్లు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. మధుకాన్ యాజమాన్యం గతంలో ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన తిరిగి తెర మీదకు తేవడం వంటి పరిణామాలు కారణంగా కాలువ అభివద్ధి పనులు ప్రారంభించకుండా అధికారులు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు కాలువ పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. రైతు సంఘం నాయకులు పొత్తూరి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కందిమళ్ళ గంగారావు, టిడిపి మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రావు, పట్టణ మాజీ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అవనిగడ్డ శేషయ్య, గోనుగుంట సర్పంచి సాధు మోహన్‌రావు, పులికొండ సర్పంచి సింగారెడ్డి, కెవి పాలెం సర్పంచి బక్కా శ్రీనివాసరావు, బూసరపల్లి సర్పంచి కూనంనేని లోకేష్, మర్రిపాలెం సర్పంచి బ్రహ్మాజీ, రైతుసంఘం నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, కొల్లూరి అక్కయ్య, మాదాల నరసింహారావు, దర్శి సుధాకర్, బాపట్ల జిల్లా సాగునీటి సంఘ నాయకులు ఎనికపాటి లక్ష్మినరసింహ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి జవహర్‌లాల్

విత్తన కంపెనీల నుంచి అగ్రిమెంట్ పొందాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మొక్కజొన్న విత్తనం కోసం పంట చేసిన రైతులు విత్తన కంపెనీల నుంచి అగ్రిమెంట్ పొందాలని మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ సూచించారు. మండలంలోని వై చెర్లోపల్లి, చిలకచెర్ల గూడెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మొక్క జొన్న విత్తనం కోసం సాగు చేసిన రైతులకు పలు సూచనలు చేశారు. ఆ తరువాత మిరప సాగు, యూరియా అవుట్ రీచ్ గురించి అవగాహన కల్పించారు. నల్లబర్లీ పొగాకు ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఆ పొగాకు సాగు చేసి నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విఎఎ శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

26న సిండికేట్ రైతు సొసైటీ సమావేశం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం 59వ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని సొసైటీ చైర్‌పర్సన్ కూకట్ల విజయమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ ఎం శంకర్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2024-24వ సంవత్సరం వార్షిక జమా ఖర్చులు పరిశీలించి ఆమోదించుట, ఎరువుల వ్యాపార పట్టిక, లాభనష్టాల పట్టిక, 2025 మార్చి 31 నాటికి ఆస్తి బాధ్యతలు పట్టిక తదితర వాటిపై సర్వసభ్య సమావేశంలో ప్రధాన ఎజెండాగా సమీక్షించనున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సొసైటీ పరిధిలోని సభ్యులు హాజరు కావలసినదిగా వారు కోరారు.



రైతులకు సూచనలందిస్తున్న ఏవో జోష్నాదేవి

రైతులకు ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని రైతులందరూ ఈ పంట తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి అన్నారు. మండలంలోని మీర్జాపేట, కారుమానుపల్లి గ్రామాల్లో ఆమె ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటలు సాగు చేసే పొలాలను, సాగు చేయకుండా బీడుగా ఉంచుకున్న ప్రతి సర్వే నెంబర్ను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. మినుములు 30 శాతం రాయితీతో అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వరి పంట పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రసాద్, ఏఈఓ దేవేంద్ర గౌడ్, విహెచ్ఎ గణేష్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రెండో సొరంగం.. పెచ్చులూడినట్లు ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన రెండో సొరంగంలో పెచ్చులూడినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి గత నెలలో 15.9 కిలోమీటరు వద్ద రెండవ సొరంగంలో 300 మీటర్ల మేర సొరంగం అంచులు మెతక తేలడంతో పెచ్చులూడిన సంగతి తెలిసింది. అప్పట్లో ఆ 300 మీటర్ల పరిధిలో కాంక్రీటు కాకుండా సిమెంటు రింగులతో మరమ్మతులు చేసినట్లు వెలిగొండ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. సోషల్ మీడియా మాత్రం గతంలో జరిగిన దాన్ని ప్రస్తుతం అన్నట్లుగా ప్రచారం చేయడాన్ని ఆ ప్రాజెక్టు అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్‌కు వినతి అందిస్తున్న దృశ్యం

కాపులను బిసి జాబితాలో చేర్చాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర వ్యాప్తంగా బలిజ, తెలగ, కాపులు, ఒంటరి కులాలను బిసి జాబితాలో చేర్చాలని మార్కాపురం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్‌కు బలిజ సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. దొమ్మరి కులాన్ని... బలిజగా మార్పు చేయడంపై అభ్యంతరం తెలిపారు. వంగవీటి మోహన్‌రంగా పేరు కృష్ణా జిల్లాకు పెట్టాలన్నారు. రాయలసీమ జిల్లాల్లో బలిజ కులం కాకపోయినా కాపు సర్టిఫికెట్ పొందుతూ కాపు కార్పొరేషన్‌లో రుణాలు పొందుతున్నట్లు ఆరోపించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కాపు భవన్‌లు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో రఘుపతి శివ, తిరుమలశెట్టి వీరయ్య, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

విధానాన్ని అమలు చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై యాక్షన్ ప్లాన్‌ను తయారుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్రలో భాగంగా జిల్లాలో పాడి పరిశ్రమ అభివద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా ప్రణాళికలు రూపొందించి అందుకనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశుగ్రాసం పంపిణీ, పశు బీమా లక్ష్యాలపై ప్రత్యేక దష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షిస్తూ.. నిర్దేశించిన విధంగా వద్ధి రేటు సాధించేలా మత్స్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్‌ను తయారుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. రవి మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, ప్రకతి వ్యవసాయ అధికారి సుభాషిణి, మార్క్‌ఫెడ్ అధికారి శ్రీహరి, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజయ్, జిల్లా ఉద్యాన శాఖాధికారి వైఎస్ఎన్ఎం గోపిచంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న డిపిఒ

ఇంకుడు గుంతలు పరిశీలన

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

పరిసరాల పరి శుభ్రతో ఆరోగ్యంగా ఉండవచ్చునని డిపిఒ వెంకటేశ్వరావు తెలిపారు. మండల పరిధిలోని చేకూరపాడు గ్రామంలో పారిశుధ్య, చెత్తసేకరణ, ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలన్నారు. గ్రామంలో ఎక్కడ బడితే అక్కడ చెత్తను వేయరాదని తెలిపారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా సేకరించి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయడం వల్ల పంచాయతీ ఆదాయం పెంపొందించుకోవచ్చునని తెలిపారు. అనంతరం తడి, పొడి చెత్త వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రమేష్ , ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నల్లబర్లీ పొగాకు సాగును నిషేధించినట్లు శింగరాయకొండ ఏడిఏ నిర్మల కుమారి తెలిపారు. అందువల్ల రైతులు పొగాకును సాగు చేయరాదని ఆమె తెలిపారు. మండల పరిధిలోని పెరిదేపి మరియు ముప్పరాజుపాలెం గ్రామాలలో స్థానిక ఎఒ మాల్యాద్రి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఒ నిర్మల కుమారి ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పొగనారు మడులను పరిశీలించారు. నారుమడుల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పి.కుమార్, విఎఎ బి.పవిత్ర, రైతులు పాల్గొన్నారు.



నాగులుప్పలపాడులో ఎరువులు పరిశీలిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఎఒ రమేష్, ఎస్ఐ సుధాకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వల్లూరమ్మ ఎరువుల దకాణాన్ని తనిఖీ చేశారు. అనంతరం హరీష్ ట్రేడర్స్ ఎరువుల నిల్వను తనిఖీ చేశారు. ఎరువులు ఎంత ధరలకు అమ్ముతున్నారు రైతుల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలురికార్డులు తనిఖీ చేశారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినా, అక్రమం నిల్వ చేసినా ఎరువులు చట్టం 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంలో సిఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఎస్ఐ షేక్ రజియా సుల్తానా మంగళవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రైతులకు సక్రమంగా ఎరువులు అందచేయాలన్నారు. కొరత పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు,

బిడ్డను కని.. బక్కెట్‌లో పెట్టి..

- అప్పుడే పుట్టిన శిశువును వదిలి వెళ్లిన వైనం
- కాపాడిన వైద్య సిబ్బంది



బక్కెట్‌లో ఉన్న మగ శిశువు

ప్రజాశక్తి-గిద్దలూరు

అప్పుడే పుట్టిన మగశిశువును బక్కెట్‌లో పెట్టి వెళ్లిపోయిన ఘటన గిద్దలూరు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చోటు చేసుకుంది. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఓ గర్భిణ డెలివరీ కోసం ఓ ప్రైవేటు వైద్యశాలకు వచ్చింది. ఆ సమయంలో వైద్యులు అందుబాటు లేరు. ఈ క్రమంలోనే ఆసుపత్రిలోని వాష్ రూమ్ వద్దే ఆమె డెలివరీ అయ్యింది. మగ శిశువు జన్మించాడు. అయితే ఆ శిశువును అక్కడే బక్కెట్‌లో పెట్టి ఆమె వెళ్లిపోయింది. శిశువు ఏడవడాన్ని విని ఆసుపత్రి సిబ్బంది వాష్ రూమ్ వద్దకు వెళ్లారు. అక్కడి బక్కెట్ శిశువు ఉండడాన్ని గమనించారు. శిశువు ప్రాణాలతో ఉండడంతో వెంటనే వేరే చిన్న పిల్లల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్య సిబ్బంది చికిత్స అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. సీసీ పుటేజీ ఆధారంగా కేసు దర్యాప్తు చేపట్టారు.

ఎస్‌పిని కలిసిన జర్నలిస్టులు



ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజును జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక ఎస్‌పి ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ నాయకులు ఎస్‌పిని ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఏవైనా ఘటనలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలంలో లేకపోతే బాధితులకు న్యాయం జరగదన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్న ఇతరులపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏదైనా పెద్ద ఘటనలు జరిగిన వెంటనే పోలీసులు స్పందిస్తారని, బాధితులకు న్యాయం చేసే వరకు కృషి చేస్తామన్నారు. తిరుపతిలో ఎస్‌పిగా పనిచేసిన సమయంలో జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, జిల్లాలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులందరికీ త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని తిరుగుతున్న ఇతరుల వాహనాలను కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, ఎపిడబ్ల్యు జెఎఫ్ మాజీ అధ్యక్షులు, సూర్య దినపత్రిక బ్రాంచి మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు వి.భక్తవత్సలం, కోశాధికారి వి.కోటయ్య, మీడియా ప్రచార కార్యదర్శి ఎల్.రాజు, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్, టివి9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, 10 టివి స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ఐన్యూస్ స్టాఫర్ సుధాకర్, ఆంధ్రప్రభ బ్రాంచి మేనేజర్ కారసాల అశోక్ బాబు, బ్యూరో ఇన్‌ఛార్జి పి.విజయ భాస్కర్ రెడ్డి, స్టాఫర్ ఆర్‌వి.రాజశేఖర్, పాల్గొన్నారు.

లెగసీ వేస్ట్ ప్రాసెస్ ప్రారంభం

ప్రజాశక్తి -చీమకుర్తి

చీమకుర్తిలోని మున్సిపల్ పాత డంపింగ్ యార్డులో లెగసి వేస్ట్ ప్రాసెస్ మంళవారం ప్రారంభమైంది. డంపింగ్ యార్డులో దాదాపు 14, 459 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ ప్రాసెస్ చేసేందుకు గుంటూరు చెందిన తరుణ్ అసోసియేట్స్ ఆధ్వర్యంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి లెగసీ వేస్ట్ ప్రాసెస్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, భీమన వెంకట్రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కాట్రగడ్డ రమణయ్య, కందిమల్ల గంగాధర్ రావు, రాయపాటి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు, ఎడ్లపల్లి రామబ్రహ్మం, గోపురపు చంద్ర, గోగినేని శ్రీను, శేషయ్య, మున్సిపల్ కమిషనర్ రామకష్ణయ్య, పబ్లిక్ హెల్త్ డిఇ తిరుపతిరావు, అసిస్టెంట్ ఇంజినీర్‌మరియదాసు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కొండపి

ప్రజలందరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి తెలిపారు. మండల పరిధిలోని కట్టుబడిపాలెం, చోడవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవాలు -2025 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆకుకూరలు,కాయకూరలు ఆహారంలో ఎక్కువ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు ,కిశోర బాలికలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సువార్తమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-కొండపి

వైసిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాలిశెట్టి కొర్నేలు తల్లి సువార్తమ్మ అనారోగ్యంతో చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సువార్తమ్మ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొర్నేలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో వైసిపి మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, గొట్టిపాటి మురళి, మండవ మాలకొండయ్య, ఆరికట్ల కోటిలింగయ్య, బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపీపీ కోటరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, ఇనకొల్లు శ్రీనివాసరావు, కోడిపిల్ల ప్రసాద్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు సుల్తాన్, ఇస్సాక్ ఉన్నారు.

వైద్యశాలలో పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ వాణిశ్రీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆయేషా, డాక్టర్ ధీరేందర్ , డాక్టర్ వంశీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చిన్నారికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-అర్ధవీడు

బొలేర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ చిన్నారికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గన్నేపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అస్మా అనే మూడేళ్ల చిన్నారి తమ ఇంటి ముందు ఆడుకుంటోంది. అదే సమయంలో పత్తి లోడుతో వెళు న్న బొలేరో వాహనం ఢీకొట్టింది. దీంతో చిన్నారి ఎడమ కాలు పూర్తిగా తెగి పోయింది. స్థానికులు వెంటనే కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ శివనాయక్ పాపకు ప్రథమ చికిత్స చేశారు. అనంతరం తెగిన కాలిని అతికించే అవకాశం ఉన్నందున కాలిని ఫ్రీజ్ పెట్టి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వాహనం ద్వారా గుంటూరుకు తరలించారు.

పి-4తో ప్రయోజనం

ప్రజాశక్తి -చీమకుర్తి

పి-4తో ప్రతి కుటుంబానికి ఆర్థికంగా, స్కిల్ పరంగా సహాయం అందుతుందని డిఎల్‌పిఒ పద్మ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం సిబ్బందికి పి-4పై శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనీలు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్.చిన్న స్వామి పి-4 పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. రాఘవేంద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి

ప్రజాశక్తి- ఒంగోలుసిటీ

యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ భతి ఇస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దారుణంగా చేసినట్లు ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు డిఆర్ఒ చిన ఓబులేసు కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రొఫెసర్, లెక్చరర్ టీచింగ్ నాన్ టీచింగ్ లైబ్రరీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు లెనిన్, ఊటీ కొండ గోపి, ఎర్రమల గోపి, మాథ్యూస్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

వాకింగ్‌కు వెళ్లే మహిళలు చైన్ స్నాచింగ్ విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు. శింగరాయకొండలోని మూలగుంట పాడు పొలాల్లో వాకింగ్ చేస్తున్న మహిళలకు చైన్ స్నాచింగ్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. ఇటీవల కొందరు యువకులు ఓ వద్ధురాలి మెడలో చైన్ లాక్కొని వెళ్లినట్లు తెలిపారు. సిసి కెమెరాల పుటేజీ ద్వారా వారిని పట్టుకునే పనిలో ఉన్నామన్నారు. మహిళలు గుంపుగా వెళ్లి వాకింగ్ చేయడం ద్వారా ఎలాంటి నేరాలు జరగవని తెలిపారు. ఒంటరిగా వాకింగ్‌కు వెళ్లొద్దని సూచించారు.

మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కొండపి : వైసిపి కేంద్ర కార్యాలయం కొండపి నియోజకవర్గానికి చెందిన సింగిపోగు వలిషారోన్‌ను రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమించింది. తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ మంత్రి, పిఎసి సభ్యులు, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను హైదరాబాదులోని ఆయన గృహంలో షారోన్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మాజీ మంత్రి సురేష్ ఈ సందర్భంగా షారోన్ కు సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్‌కు సిపిఎం జిల్లా నాయకులు, తోకలవారిపాలెం సర్పంచి టి కృష్ణమోహన్ వినతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు


మండలంలోని సమస్యల పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వరద సమీక్షలో పాల్గొన్న కలెక్టర్‌కు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడారు. మండల కేంద్రంలో పేద విద్యార్థులు చదువుకు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని, భట్టిప్రోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 50 పడగల ఆసుపత్రి మార్చాలని, స్కానింగ్ ఎక్సరే ఏర్పాటు చేయాలని, భట్టిప్రోలు నుండి చావలీ మీదుగా తెనాలి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు అక్రమణలను తొలగించి వెడల్పు చేయాలని కోరారు. పిఎంఎవై ఎన్టీఆర్ (జగనన్న) కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చినవారికీ ఇంటి నిర్మాణంకు అవసరమైన రోడ్లు, మంచినీరు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆ కాలనీలో మౌలిక వసతులు లేని కారణంగా ఇళ్ల నిర్మాణం చేయటానికి అవసరమైన మెటీరియల్ తీసుకొచ్చినందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో వివరించారు.



వినతి పత్రం అందజేస్తున్న సర్పంచి కృష్ణమోహన్

పెద్దపులివర్రు పంచాయతీలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఊరికి దూరంగా నివాసయోగ్యంగా లేవని అన్నారు. వాటిని రద్దుచేసి ఊరికి దగ్గరలో ఇవ్వాలని తెలిపారు. లంక గ్రామాల్లో అధిక వర్షాలు, వరదలు వచ్చిన సమయంలో మురుగు నీరు పోవడానికి కాలువలు లేకపోవడం వల్ల పంటలు నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. లంక గ్రామాలకు మురుగు నీరు కాలవలు ఏర్పాటు చేయాలని కోరారు. ఐలవరంలో హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, మండలంలోని అద్దేపల్లి ఇందిరా కాలనీ, అక్కివారిపాలెం, పెసర్లంక, పెద్దపాలెం, మధ్యగూడెం తదితర గ్రామాల్లో స్మశాన స్థలాలు లేక షెడ్యూల్ కులాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు సత్యనారాయణ, జి సుధాకర్, గోళ్ళ నాగరాజు, పి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

కొల్లూరు : కృష్ణా నది వరదపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్‌కు తోకలవారిపాలెం సర్పంచ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి కృష్ణమోహన్ సమస్యలతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు. మండలంలోని దోనేపూడి వద్ద చినరేవు చప్టపైకి 3లక్షల క్యూ సెక్కుల వరద నీరు రాగానే తోకలవానిపాలెం, పాతర్లంక, కిష్కిందపాలెం, తిప్పలకట్ట గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న రేవుపై వంతెన నిర్మించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లంక గ్రామాల సర్పంచులు నీలాంబరం, ఎం శ్రీకాంత్, నాగమణి, వెంకటేశ్వరరావు, కిషోర్ పాల్గొన్నారు.



చెక్కు అదజేస్తున్న మంత్రి సోదరుడు శివప్రసాద్

సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - రేపల్లె

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 'ముఖ్యమంత్రి సహాయ నిధి' నుండి మంజూరైన రూ.44,84,002 విలువైన చెక్కులను 90 మంది లబ్ధిదారులకు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తమ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిఎం సహాయనిది పేద వర్గాలకు ఎంతో అండగా ఉంటుందని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ జి మురహరరావు పాల్గొన్నారు.



యువకుణ్ణి అభినందిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతనినిధులు

రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - చీరాల

రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయమని, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలు కాపాడుతున్నారని డాక్టర్ తాడివలస దేవ రాజు అన్నారు. రెడ్ క్రాస్ బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సంద ర్భంగా న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లా డారు. సకాలంలో వైద్యం, రక్తం లభించక ప్రాణాలు కోల్పోతు న్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రెడ్ క్రాస్ నిర్వహిస్తు న్న రక్తదాన శిబిరాలు అమూల్యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జరపడం ద్వారా సమాజానికి మేలు జరుగు తుందని అన్నారు. జనసేన నాయకుడు మామిడాల శ్రీనివా సరావు మాట్లాడుతూ త్వరలో తమ పార్టీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ ద్వారా రక్తదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్ మాట్లాడుతూ రక్తదా తలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో గ్రేస్ మార్కులు, వీసా మంజూరు లో ప్రాధాన్యత వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. శిబిరంలో 22 మంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ వీర రాఘవయ్య ఆధ్వర్యంలోని రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వైద్యసేవలు అందించారు. రెడ్ క్రాస్ కోశాధికారి డాక్టర్ తాడివలస కుమార్, ఉపాధ్యక్షురాలు తేజస్వి, ఎంసి సభ్యులు ఎస్ పవన్ కుమార్, త్రోవగుంట అబ్దుల్, ఎ పూర్ణ చంద్రరావు, కార్యదర్శి జివివి ప్రసాద్, బివి సుబ్బారావు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎఎస్ఐ వీరయ్య కన్నుమూత

ప్రజాశక్తి - వేటపాలెం



పోలకం వీరయ్య (85)

మండలంలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్పిఎఫ్ ఎఎస్ఐ పోలకం వీరయ్య (85) మంగళవారం వయోభారంతో మృతి చెందారు. ఆయన ఆర్పిఎఫ్ విభాగంలో ఎఎస్ఐగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం స్వగ్రామంలోనే నివసిస్తూ కార్పెంటర్‌గా తన కృషితో గ్రామ ప్రజలతో అనుబంధం పొందారు. తన పనితనం, నిజాయితీతో గ్రామస్థుల ఆదరణ పొందారు. ఆయన కుమారుడు పోలకం చంద్రశేఖర్ పందిళ్ళపల్లి మాజీ ఉపసర్పంచిగా పనిచేశారు. వీరయ్య మృతి పట్ల గ్రామంలో విషాదం నెలకొన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మహాసభలకు కార్మికులు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - రేపల్లె



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

సిఐటియు జిల్లా మహాసభలు ఉత్సాహభరితంగా జరిగేలాగా కార్మికులందరూ పాల్గొనాలని, భవిష్యత్తులో కార్మికులు స్థానిక సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలిని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 18 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ కె ఝాన్సీ, కో కన్వీనర్ జె ధర్మరాజు ఎన్నికయ్యారు. అనంతరం సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 27, 28 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభల నిర్వహణకు కృషి చేయాలని అన్నారు. సెప్టెంబరు 27న కార్మిక ప్రదర్శన, బహిరంగ సభకు కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల గంటలు 8నుండి 13పెంపుదల చేయటం దుర్మార్గమని అన్నారు. వెంటనే విరమించుకోవాలని కోరారు. సమావేశంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు బి సురేష్, డి ప్రభాకరరావు, బి నాగరాజు, జి వెంకటేశ్వరరావు, కె మాణిక్యరావు, యు రామకృష్ణ ప్రసాద్, డి బుజ్జి, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం




మాట్లాడుతున్న పిడి లవన్న

మండలంలో మహిళా సంఘాల పనితీరును సమీక్షిస్తూ, ఆర్థిక నిర్వహణలో పారదర్శకత, సకాలంలో రికవరీ, సామూహిక పెట్టుబడి నిధుల వినియోగం అంశాలపై స్థానిక వెలుగు కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు సీతారావమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ లవన్న మాట్లాడారు. మహిళా సంఘాలు సామాజిక, ఆర్థిక రంగాల్లో బలపడేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. మొబైల్ బ్యాంక్ కీపింగ్ విధానం, స్త్రీనిధులు, సమూహాల రుణాలు, పెట్టుబడి నిధులు, బ్యాంకులతో అనుసంధానం వంటి అంశాలు వివరించారు. రుణాలు సమయానికి వసూలు చేసి, సంఘాల రికవరీ శాతం పెంపునకు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రారంభమైన ఆన్‌లైన్ వర్క్ కార్డ్స్ అంశాలపై సమగ్ర చర్చ చేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత సాధ్యమని, ఆ దిశగా సమష్టి కృషి అవసరమని అన్నారు. సమావేశంలో ఎపిఎంలు కె అంజిబాబు, హరిబాబు, యుడిఎలు, ఐదు మండల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి: తహశీల్దార్

ప్రజాశక్తి - వేటపాలెం



తహశీల్దారు గీతారాణి

ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని నూతనంగా బాధ్యతలు తీసుకున్న తహశీల్దారుగా గంగవరపు గీతారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు సమయపూర్వకంగా పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలు ఏవైనా నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. పరిపాలనలో క్రమశిక్షణ, పారదర్శకత, వేగవంతమైన నిర్ణయాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేస్తూ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌ఓబి మంజూరు చేయాలి

ప్రజాశక్తి - చీరాల



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

పట్టణంలోని ఫైర్‌స్టేషన్ గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య శాసన సభ సమావేశాల్లో కోరారు. అసెంబ్లీలో మంగళ వారం ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో 2.50లక్షల జనాభా నివసిస్తున్నారని అన్నారు. కోల్కత్తా నుండి చెన్నై వరకు ప్రధాన రైల్వే మార్గం తమ నియోజకవర్గంలో వెళుతుందని తెలిపారు. భారత రోడ్డు రవాణా శాఖ ఒక ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టు స్టేజీలో ప్రజా ప్రతినిధులు ఎవరిని సంప్రదించకుండా వేరేచోటికి తీసుకువెళ్లారని అన్నారు. దీంతో ప్రజలు ఆందోళనగా ఉన్నారని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తిరిగి బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం మూడు లైన్లు వచ్చాయని, నాల్గవ లైన్ ట్రాక్ కూడా వేస్తున్నారని అన్నారు. దీనివలన ప్రజలు 20 కిలోమీటర్ల వరకు ట్రాక్ ఇరువైపులా దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 1999లో దగ్గుబాటి రామానాయుడు ఎంపిగా చీరాలకు ఒక ఆర్‌ఒబి తీసుకొచ్చారని, అప్పటి నుండి ఇంత వరకు మరొకటి లేదని అన్నారు. కావున ప్రజల సమస్య దృష్టిలో ఉంచుకొని నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ రఘునాథరెడ్డి

ఆర్డీవో గ్లోరియాకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్డిఓ పి గ్లోరియా పుట్టినరోజు సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా సంఘాల నాయకులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌డిఒగాప్రజల్లో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్న ఆమె మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తహశీల్దారు సలీమా కోరారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల, కర్లపాలెం, పిట్లవానిపాలెం తహశీల్దార్లు, పలువురు పాత్రికేయులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పని గంటల పెంపు పట్ల నిరసన

ప్రజాశక్తి-టంగుటూరు

పని గంటల పెంపు శ్రామిక శ్రమనే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా దెబ్బతీస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు తెలిపారు. పనిగంటలు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని కోరుతూ టంగుటూరు బొమ్మల సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని గంటల పెంపు గురించి గత పది సంవత్సరాలుగా చర్చ జరుగుతున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పని గంటలు పెంచాలని సూస్తుందన్నారు. 14 గంటల పెంచాలని కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రాష్ట్రాల అమలు చేస్తామని, కొన్ని రాష్ట్రాల అమలు చేయమని చెప్పినట్లు తెలిపారు. కేరళ రాష్ట్రం ఆదర్శంగా పని గంటల్ని పెంచమని చెప్పినట్లు తెలిపారు. ఇతర దేశాల్లో 8 గంటల పని గంటలను కుందించినట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో ఐదు గంటలు, కొన్ని దేశాల మూడు గంటలు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పనిగంటల పెంపును ఉపసంహరించు కోవాలన్నారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.రాము, వి. మోజెస్, సిఐటియు మండల నాయకులు జి. కాశీవిశ్వనాథ్, డి. తిరుమలరావు, పి. రాజశేఖర్, పి. అరుణ్ కుమార్, జి. సాల్మన్, ఎం. యానాది, కె. రామారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో నిరసన తెలుపుతున్న నాయకులు



చీమకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చీమకుర్తి : కార్మిక చట్టాల సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు.కార్మిక చట్టాల సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను కారు చౌకగా దోచుకునే విధంగా పనిగంటలు ఎనిమిది గంటల నుంచి 10 గంటలు, 13 గంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం కార్మికులకు ద్రోహం చేయటమేనని పేర్కొన్నారు. ఓ వైపు ధరలు పెరిగి వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో పని గంటలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వల్ల కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని తెలిపారు. ఒక వైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, రెండోవైపు కార్మికులను కూడా బానిసలుగా మార్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 13 గంటల పని విధానంగా చేయడం దారుణమన్నారు. పనిగంటలు ఎనిమిది గంటల నుంచి 6 గంటలకు తగ్గించి ఉపాధి లేని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సింది పోయి, ఉన్నవారికి అదనపు పని భారం పెంచే విధంగా నిర్ణయం తీసుకోవడం నిరుద్యోగం పెంచడం తప్ప మరొకటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ శీలం ఆదినారాయణ, నాయకులు పాటి బండ్ల పద్మ, నుగ్గ శ్రీను, శంకర్, లక్ష్మీనారాయణ, పాలేటి ఏడుకొండలు, కార్మికులు పాల్గొన్నారు.

25న యుటిఎఫ్ రణభేరి సభ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉపాధ్యాయుల హక్కుల సాధనలో మరో మైలురాయిగా యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభ ఈనెల 25న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా విద్యారంగ సమస్యల పరిష్కారం ఒక్కటీ కనిపించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం, డిఎ బకాయిలు, రెండు సంవత్సరాలు గడిచినా పిఆర్‌సి కమిటీపై స్పష్టత లేకపోవడం,తదితర అంశాల సాధన కు ఉద్యమం చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయులకు రావలసిన డబ్బులు దాచుకుని ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానిస్తుందని దుయ్యబట్టారు. పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదన్నారు. అందుకే యుటిఎఫ్ రణభేరి మోగిస్తోందనిస్పష్టం చేశారు.ఈనెల 15 నుంచి 19 వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు రణభేరి యాత్రలు నిర్వహించి ఉపాధ్యాయులకు, ప్రజలకు చైతన్యం కలిగించినట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి ఉపాధ్యాయులు, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించిందని చెప్పారు. ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలకు యుటిఎఫ్ వెనుకాడదని వారు హెచ్చరించారు. ఈ సభకు ప్రకాశం జిల్లా ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి ఐక్యతను చాటాలని వారు పిలుపునిచ్చారు.

ప్రపంచ సంకేత భాషా దినోత్సవం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : ప్రకాశం జిల్లా ప్రభుత్వ రెసిడెన్షియల్ బధిరుల పాఠశాలలో ప్రపంచ సంకేత భాషా మరియు బధిరుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేష్, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవద్ధుల శాఖ సహాయ సంచాలకురాలు సువార్త, ప్రభుత్వ బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మజ, ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ అంజి రెడ్డి, డఫ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ మరియు రెగ్యులర్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి మరింత సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన బధిరులకు టచ్‌ఫోన్లు పంపిణీ చేశారు.

నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం నేర్పాలి : ఎంపిపి

ప్రజాశక్తి-మద్దిపాడు

నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం నేర్పాలని ఎపిఎం కాకుమాను సుబ్బారావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ పై వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలలో 2332 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు తెలిపారు. వాలంటీర్ల ద్వారా రాత్రి సమయంలో ప్రతిరోజూ ఓ గంట శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి పదిమంది అభ్యాసకులకు ఓ వాలంటీర్‌ను గుర్తించి వారికి పూర్తిస్థాయిలో అక్షర జ్ఞానం నేర్పించాలన్నారు. వయోజన విద్య సూపర్ వైజర్ పోతురాజు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలకు విద్య నేర్పించి అన్ని విధాలుగా విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు వెంకటసుబ్బయ్య, మోహన్ రావు, ప్రేమానందం, లక్ష్మీ, అరుణ పాల్గొన్నారు.

మంత్రి స్వామికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-టంగుటూరు

కేన్సర్ బారిన పడిన గురుకుల విద్యార్థినికి, ఆమె తల్లికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి వైద్యం అందించి మానవత్వం చాటుకున్నారు. కాకినాడలోని ఎస్ఎం.నగర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మిడియం మంజుల కేన్సర్ బారీ పడి ఆసుపత్రిలో చేరింది. ఈ విషయం గురించి తెలుసుకున్న మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎపి ఎస్‌డబ్ల్యుఆర్ఇఎస్ సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్ చొరవ తీసుకుని ఆ విద్యార్థిని విశాఖలోని హోమీబాబా కేన్సర్ ఆస్పత్రిలో చేర్పించి ప్రత్యేక వైద్యం అందించారు. ఆ విద్యార్థి తల్లికి కూడా కేన్సర్ ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు. ఆమెకు కూడా మంత్రి ప్రత్యేక చొరవతో వైద్యం అందించారు. చికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్న విద్యార్థిని, ఆమె తల్లి వాణి ఆస్పత్రి నుంచి డిశ్చార్ అయ్యారు. వెలగపూడి శాసనసభ లాబీల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని విద్యార్థిని, ఆమె తల్లి మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి ఆస్పత్రిలో చేర్పించిన పాఠశాల సిబ్బందిని, విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేసిన ఎపి ఎస్‌డబ్ల్యుఆర్ఇఎస్ అధికారులు, డాక్టర్ రాజేష్‌కు ఈ సందర్భంగా మంత్రి స్వామికి అభినందనలు తెలిపారు.


మంత్రి స్వామికి అభినందనలు తెలుపుతున్న విద్యార్థిని


నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

ఇందిరమ్మ కాలనీలో పోలీసుల జల్లెడ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల సహాయంతో నిఘా ఎర్పాటు చేసినట్లు ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఒంగోలు నగర పరిధిలోని ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాలలో అకతాయిల అల్లర్లు చేస్తున్నారని స్థానికులు ఎస్‌పి దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎస్‌పి ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక పోలీస్ బందాలు, డ్రోన్ కెమెరాలతో మంగళవారం నిఘా ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ కాలనీ మరియు పరిసర ప్రాంతాలలో స్పెషల్ పార్టీ టీంలు జల్లెడ పట్టారు. హైవేపై బైక్ రేసులు అరికట్టడం తోపాటు పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడానికి చర్యలు తీసుకున్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని పోలీసులు ప్రజలకు తెలియచేశారు. సమాచారం ఇచ్చిన వారి విషయాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీసులు వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించే వీలుంటుందని ఎస్‌పి తెలిపారు. ఒంగోలు నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వరయంలో మూలగుంటపాడులోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ షేక్ ఆయేషా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ టి.వాణిశ్రీ మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుందన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. కేన్సర్, రొమ్ము కేన్సర్, నోటి కేన్సర్‌పై అవగాహన కల్పించారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ కలయిసెల్వం దంత పరీక్షలు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షకురాలు రాజమ్మ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ రిజ్వానా ఎఎన్ఎం లలిత రాధిక, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మోహన్ రావు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పుగుండూరులో స్వస్త నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించారు. నాగులుప్పలపాడు మండల ప్రాథమిక వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఓనారియల్ , ఒంగోలు ప్రజ్ఞ వైద్యశాల గుండె వైద్యనిపుణులు పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 300 మందికి బిపి, షుగర్ , ఇసిజి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఉప్పుగుండూరులో వైద్యశిబిరాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. అమ్మనబ్రోలులోనూ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్ర మాసోత్సవంలో భాగంగా చిరు ధాన్యాలతో కూడిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు పోషకాహారం తయారీ, స్థానికంగా దొరికే చిరుధాన్యాలతో పోషకాహారం తయారీపై అవగాహన కల్పించారు. అదేవిదంగా నాగులుప్పలపాడు, ఒమ్మెవరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆకుకూరలు, ,గుడ్ల ప్రాధ్యానత్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెంట్యాల శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ప్రమీల, ఉషారాణి, అన్నపూర్ణ, శ్రీదేవి, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -మద్దిపాడు

టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వర రావుకు పలువురు నాయకులు, ఉద్యోగులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడులోని టిడిపి కార్యాలయంలో నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, మల్లవరం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మార్నేని రాఘవ, జనసేన మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రమణ్యం, సిహెచ్. శ్రీను, నైనాల భావన్నారాయణ, జోషప్, శేషయ్య, నరసింహారావు, నాయకులు గట్టినేని అయ్యన్న, నల్లూరి శ్రీనివాసరావు, రెబ్బవరపు ప్రభాకర్, కావూరి విజయరాజు, గడ్డం రవి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటస్వామి

బంగారు కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలి

ప్రజాశక్తి - పర్చూరు

బంగారు కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శకులు తోడ్పడుతారని ఇన్చార్జి ఎంపిడిఒ వెంకటస్వామి తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి సమావేశం హాల్లో గ్రామ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బందికి పి4పై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బంది బంగారు కుటుంబాలకు మార్గదర్శులకు మధ్య వారిదిగా ఉండి బంగారు కుటుంబాల అవసరాలు గుర్తించి అవి పరిష్కారం అయ్యేటట్లు చూడాలని తెలిపారు. పి4 యాప్ విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఒ శ్రీమన్నారాయణ, ప్రొఫెషనల్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ, జిఎస్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేపల్లె ఎఒ మహేష్ బాబు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

రైతులు పంట నమోదు చేసుకోవాలని ఎఒ మహేష్‌బాబు చెప్పారు. మండలంలోని బేతపూడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సెప్టెంబర్ 30కి పంట నమోదు ముగుస్తుందని తెలిపారు. అనంతరం వరి పొలాన్ని సందర్శించారు. ఆకు ముడుత నివారణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అధిక మోతాదులో పురుగుమందులు వాడరాదని చెప్పారు. వేప సంబంధిత ఎరువులతో పురుగు మందులతో కలిపి వాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ శివకృష్ణ పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 54.60 మెట్రిక్ టన్నుల యూరియా, 29 మెట్రిక్ టన్నుల డిఎపి ఎరువు, 27 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేసినట్లు ఎఒ యుగంధరరెడ్డి తెలిపారు. మంగళవారం నాటికి ప్రైవేట్ డీలర్ల వద్ద 15.615 మెట్రిక్ టన్నులు, కొణిజేడు ప్రాథమిక సహకార సంఘంలో 2.115 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 17.5.5 మెట్రిక్ టన్నులు కలిపి 36.945 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవన ఎరువులు ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో నానో యురియాను కూడా డీలర్ల వద్ద, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందజేస్తున్నట్లు ఎఒ తెలిపారు.

పొగాకు సాగుపై అవగాహన

ప్రజాశక్తి -టంగుటూరు

మండల పరిధిలోని చతుకుపాడు గ్రామంలో నల్ల బర్లీ, తెల్ల బర్లీ పొగాకుపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఒ కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ 100 శాతం పొగాకు కొనుగోలు చేస్తామని కంపెనీ వారి నుంచి అగ్రిమెంట్ తీసుకొన్న తర్వాతే రైతులు పొగాకు సాగు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రంలో యూరియా లభ్యత, ఆవశ్యకత, వినియోగం, అధిక వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.పొగా నారుమడుల్లో తీసుకోవాల్సి జాగ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, విఎఎ హరితేజ పాల్గొన్నారు.

వరదలకు ప్రాణనష్టం జరగకుండా చర్యలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

కృష్ణా నదికి సంభవించే వరదలకు నదీ గర్భంలోని లంక గ్రామాల్లో ఒక్క ప్రాణానికి కూడా నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల పరిధిలోని నదీ పరివాహక గ్రామాల సర్పంచులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాల సర్పంచులతో వరద సమయంలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నదికి 10లక్షలపైగా వరద సంభవిస్తే ఎదురయ్యే నష్టాలను పలువురు సర్పంచులు కలెక్టర్‌కు వివరించారు. వరద నీటిని విడుదల చేస్తున్న సమాచారాన్ని అధికారులు ముందుగా తెలియజేసి లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలు, శిబిరాలకు తరలిరావాలని హెచ్చరిస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వరద సమయంలో ఏ ఒక్క ప్రాణికి హాని జరగకూడదనే ఉద్దేశంతో అధికారులు అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తుందని అన్నారు. దానిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే పెను ప్రమాదం జరుగుతుందని అన్నారు. నదికి ఏమాత్రం వరద నీరు విడుదలైన తాను వరద నీరు తగ్గేంతవరకు లంక గ్రామాల్లోనే తిష్ట వేసి ఉంటానని చెప్పారు. వరద సమయంలో కరకట్టపై నీరు పొర్లిపోకుండా అవసరమైన ఇసుక బస్తాలు ఏర్పాటు చేసేందుకు కట్ట వెంబడి ఉన్న ముళ్ళ చెట్లు ఆటంకంగా మారుతున్నాయని అన్నారు. వాటిని ఉపాధి హామీ పథకం ద్వారానైనా తొలగిస్తే కట్టపై రాకపోకలు కొనసాగిస్తూ కట్టను బలపర్చటానికి అవకాశం కలుగుతుందని తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్ వివరించారు. కరకట్ట పటిష్టతకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని దూనేపూడి వద్ద చిన్న రేవుపై ఉన్న సప్టాను పరిశీలించారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఒ రామలక్ష్మి, భట్టిప్రోలు, రేపల్లె, కొల్లూరు తహశీల్దార్లు మేక శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, బి వెంకటేశ్వర్లు ఉన్నారు.



చప్టాను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వేటపాలెంలో వైద్యశిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ స్వాతి కిరణ్

ప్రజాశక్తి - వేటపాలెం

మహిళల ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ బలాన్ని పెంపొందించేందుకు 'స్వస్థ నారీ సశక్త్ పరివార్' ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ స్వాతి కిరణ్ తెలిపారు. మండలంలో మంగళవారం వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం వివిధ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, పోషణ సంబంధిత సూచనలు, ఈట్ రైట్ కార్యక్రమం నిర్వహించారు. కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, తల్లి, బిడ్డ సేవలు, మానసిక ఆరోగ్య సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బాలిగ సురేంద్ర, టిడిపి నాయకులు డీ బాలకృష్ణ, డాక్టర్ దయమని, మార్తమ్మ, సుధాకర్, సిహెచ్ఒ శిరోరాణి పాల్గొన్నారు.

మార్టూరు : స్థానిక ముస్లిం ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడి సూపర్వైజర్ శిరీష మాట్లాడుతూ పోషకాహార విలువలు గురించి ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను ప్లాస్టిక్ కవర్ల వాడటం వలన కలిగే నష్టం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎడబ్ల్యు డబ్ల్యు ఫాతిమా, వి విజయలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్వైజర్ శిరీష

విద్యుత్ సరఫరాకు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం

ప్రజాశక్తి - అద్దంకి

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అదనంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారని, పట్టణంలో ప్రస్తుతం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు రెండు నిర్మాణంలో ఉన్నాయని ఎపి సిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లారెడ్డి తెలిపారు. స్థానిక విద్యుత్ భవనంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దంకి డివిజన్లో నూతనంగా మరో 4సబ్ స్టేషన్లు నిర్మాణానికి సలహాలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు డివిజన్ పరిధిలో 1400 ఉండగా రానున్న మూడు నెలల్లో పూర్తి చేయిస్తారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయం నుంచి విద్యుత్ బకాయిలు పేరుకుపోయి ఉన్నాయని అన్నారు. వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తారని అన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ సిస్టం ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డిఈ నల్లూరి మస్తానరావు, దామోదరం, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండి పుల్లారెడ్డి


ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి, మాదకద్రవ్యాలు గ్రామ స్థాయి వరకు నిరోధించే లక్ష్యంతో అందరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయం, మండలంలోని బొమ్మనంపాడులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం, (దిషా) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి నాగేంద్రమ్మ, సర్పంచి పద్మావతి, వైద్య అధికారులు డాక్టర్ జయసింహ, డాక్టర్ కెవి చౌదరి, సిహెచ్ఓ పద్మజ, ప్రోగ్రాం మేనేజర్ దుర్గా, సురేంద్ర, అవుట్రిచ్ వర్కర్ టి దుర్గభవాని, పిఈలు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



అమ్మవారిని దర్శించుకున్న దామచర్ల సత్య

కనకదుర్గమ్మను దర్శించుకున్న సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

దేవి నవరాత్రుల్లో భాగంగా విజయవాడ లోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ ఎంఎస్ రాజుతో కలిసి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో దామచర్ల సత్యకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

పేదరికం లేని సమాజమే మనందరి భాధ్యత

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దడమే అందరి భాధ్యత అని ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందిలో మొదటి బ్యాచ్ క్రింద 90 మందికి పి-4 జీరో పావర్టీపై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకొని క్షేత్రస్థాయిలో వారి ఆర్థిక, ఆర్థికేతర అవసరాలను గుర్తించి సత్వర సేవలకు మార్గం సుగుమం చేయాలన్నారు కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్తు, వైద్యం, విద్య, గ్యాస్ సౌకర్యం నోచని నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. మొత్తం జనాభాలో అత్యంత ధనవంతులైన 10 శాతం మంది అత్యంత నిరుపేదలైన 20 శాతం మందిని పి-4 కింద దత్తత తీసుకుని సహాయపడినట్లయితే పేదరిక నిర్మూలన సాధమవుతుందని పేర్కొన్నారు. ఎఎస్ఒ, మాస్టర్ ట్రైనర్స్ మాలకొండయ్య ఎస్‌జిటి క్రాంతికుమార్. ఎస్‌జిటి టీచర్స్, సచివాలయం రిసోర్స్ పర్సన్స్ చందు, రమణ దశ్య శ్రావణ , శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం సందర్శన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం కాకుటూరివారిపాలెంలో శిథిలమైన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఒంగోలు డిఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. 2022లో ఆరోగ్య ఉపకేంద్రం శిథిలమైందని, ఆ భవనాన్ని కూల్చివేయాలని తీర్మానం చేసి జిల్లా వైద్యశాఖ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నాగేశ్వరరావు, సిహెచ్ఒ మాతయ్య ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



స్థానం నరసింహారావు చిత్రపటానికి నివాళి

స్త్రీ పాత్రకు ప్రత్యేక 'స్థానం'

ప్రజాశక్తి - బాపట్ల

నాటక రంగంలో స్త్రీ పాత్ర వేషధారణలో రంగస్థలంపై ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన అద్వితీయమైన నటుడు స్థానం నరసింహారావు అని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. స్థానం నరసింహారావు 123వ జయంతి సందర్భంగా ఎస్ఎంజి జూనియర్ కళాశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాలుగు దశాబ్దాల పాటు తెలుగు నాటక రంగాన్ని స్త్రీ పాత్ర ద్వారా ఉర్రూ తలూగించారని అన్నారు. నాటక కళలో మొట్టమొదటి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు. పద్మశ్రీ పొందిన తొలి తెలుగు వ్యక్తి ఆయనని అన్నారు. బాపట్లలో జన్మించిన స్థానం బాపట్ల బోర్డు స్కూల్లో నేటి మున్సిపల్ హై స్కూల్‌లో విద్యా భ్యాసం చేయడం బాపట్ల వాసులకు గర్వకారణమని అన్నారు. బాపట్లలో ఆయన నివసించిన వీధికి 'స్థానం నరసింహారావు వీధి' గా నామకరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి దుర్గా ప్రసాదరావు, అధ్యాపకులు సత్యప్రసాద్, సుమతి పాల్గొన్నారు.




వెదుళ్ళపల్లిలో మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్ఐ ప్రభుదాస్

మత్తుపదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారం వంటి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ ఎస్ఐ ప్రభుదాస్ అన్నారు. మండలంలోని వెదుళ్ళపల్లి సచివాలయం వద్ద ఈగల్ టీం, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినట్లు తెలిసినా టోల్ ఫ్రీ నెంబర్ 1972కు కాల్ చేసి తెలియజేయాలని అన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న తహశీల్దారు రవిబాబు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సజ్జాపురం ఎస్సీ కాలనీ, తంగేడుమల్లిలో స్మార్టు కార్డులు మంగళ వారం పంపిణీ చేశారు. పాత రేషన్ కార్డులు స్థానంలోనే రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి దుడ్డు సత్యవేదమ్మ, రవి, టిడిపి నాయకులు కంచేటి మురళి, విఆర్ఓ బిక్షాలు పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలోని మణికేశ్వరంలో ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక నేతలు ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు లబ్దిదారులకు మంగళవారం అందజేశారు. టిడిపి నాయకులు బడావలి, ఆదినారాయణ, మాధ్యూస్, బలరామిరెడ్డి, ప్రసాద్, రత్నం, ఆంజనేయులు, ఫకీర్, అనీల్, ప్రకాష్, ఇసాక్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక సామాజిక వైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం బుధవారం జరుగుతుందని డాక్టర్ సయ్యద్ జరీనా పర్వీన్ తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారరు.

మతిస్థిమితం లేని మహిళను

కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన పోలీసులు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ఈపూరు గ్రామంలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక మహిళ ఒంటరిగా తిరుగుతున్నట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించిన మేరకు పోలీసులు ఆమెను కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పజెప్పారు. ఎస్ఐ జె అమర వర్ధన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ఆ మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెతో సానుకూలంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తన పేరు అమీనా అని, తనది అచ్చంపేట ప్రాంతమని తెలిపింది. వెంటనే ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దర్యాప్తు జరిపిన పోలీసులకు ఆ మహిళను సుమారు 10 రోజుల క్రితం గుంటూరుకు చికిత్స కోసం తీసుకువచ్చిన సమయంలో కుటుంబ సభ్యుల నుంచి తప్పించుకుని తిరుగుతుందని తెలుసుకున్నారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించి ఆమె క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందించారు. మహిళను



మహిళను కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన పోలీసులు

భద్రత కోసం తెనాలి జెఎంజె సదరన్ హెూమ్‌లో ఉంచి మంగళవారం ఆమె భర్త షేక్ షీలార్‌కి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ బి ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పౌరుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. మహిళలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వారిని రక్షించడం పోలీసుల ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. మహిళకు భద్రత కల్పించడంలో చొరవ చూపిన కొల్లూరు పోలీసులను అభినందించారు.

అంబేద్కర్ విగ్రహం తొలగించారని ఆందోళన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహం తొలగించారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మండలంలోని డేగరమూడిలో సర్పంచ్ సహకారంతో ఏర్పాటు చేసిన స్థలంలో ప్రతిష్టించడానికి గ్రామస్తులు డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ఆ స్థలంలో ఉంచగా విగ్రహ ప్రతిష్టకు అనుమతి లేదని పంచాయతీ కార్యదర్శి విగ్రహాన్ని పంచాయతీ కార్యాలయం ఆవరణ లోకి తరలించడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన డేగరముడి, రాజు పాలెం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అంటరానితన నిర్మూలన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చారువాక ఆధ్వర్యంలో డేగరముడి ఎస్సీ కాలనీ వాసులు మార్టూరు సీఐ మాది నేని శేషగిరిరావు, ఇంచార్జి ఎంపిడిఓ నాగ సీతారాం బాబుకు ఫిర్యాదు చేశారు. డాక్టర్ చార్వాక మాట్లాడుతూ డేగరముడిలో కొంతమంది అంబెద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే తమ మనుగడ కష్టమని పంచాయతీ



ఆందోళన చేస్తున్న దృశ్యం

కార్యదర్శి ద్వారా కుట్ర పూరితంగా తొలగించారని ఆరోపించారు. ఎక్కడైతే అంబెద్కర్ విగ్రహాన్ని తొలగిం చారో తిరిగి అక్కడే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సీఐ, ఎంపిడిఓకు సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జెట్టి ఖాజావలి, సుబ్బారావు, సమతా సైనిక దళ్ పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ బి బెంజిమెన్, సాతులూరి ఉదయ భాస్కర్, రోశయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రీడా ఉత్సవాలు

ప్రజాశక్తి - చీరాల

ఎపి రెవిన్యూ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ సౌజన్యంతో జిల్లా స్థాయి రెవిన్యూ ఉద్యోగుల క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు అక్టోబర్ 10, 11 తేదీల్లో బాపట్లలో నిర్వహించనున్నట్లు చీరాల డివిజన్ అధ్యక్షులు కె గోపీకృష్ణ తెలిపారు. ఆర్‌డిఒ టి చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా క్రీడల బ్రోచర్ ఆవిష్కరించారు. డివిజన్ కార్యదర్శి పీకా సురేష్ మాట్లాడుతూ మండలాల వారీగా క్రీడల్లో పాల్గొనబోయే ఉద్యోగుల జాబితా తహశీల్దార్లు సిద్ధం చేసి డివిజన్ కమిటీకి అందజేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడును ఘనంగా సత్కరించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ సురేష్ బాబు, క్రీడల జిల్లా కార్యదర్శి డి అర్జున్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం సత్యనారాయణ, డివిజన్ కోశాధికారి వి శ్రీనివాసులు, పి ఆదినారాయణ, తేజ, రమేష్, నారాయణమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

రైతులు సేంద్రీయ ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంటలు సాగు చేస్తున్న రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ సూచించారు. మండలంలోని చింతమోటు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను ఆయన మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎం ఎంటిలు ఈమని రాధికా, కనపర్తి సుధారాణి, ఫార్మర్ సైంటిస్టులు భూక్యా వెంకటేశ్వర నాయక్, లంక రాజ్ కుమార్, బిఆర్‌సి శ్రీలక్ష్మి, జాన్ శ్రీ, ఐసిఆర్‌పిలు పరిశా ప్రసన్న, చందోలు సుశీల, బీమరాజు పాల్గొన్నారు.

నగరం : మండలంలోని బోరమాదిగపల్లి రైతు సేవ కేంద్రం పరిదిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో సమర్ధవంతమైన ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహిం మంగళవారం నిర్వహిం చారు. సదస్సులో ఎఒ వి రమేష్‌బాబు మాట్లాడారు. మన గ్రోమోర్ మేనేజర్ ఎస్ కిషోర్, బెల్లంవారిపాలెం సర్పంచ్ పి శివరాంబాబు, టీడీపీ నాయకులు పమిడిపా ముల వీరయ్య, కారంకి సుబ్బారావు పాల్గొన్నారు.

అద్దంకి : వరిలో ఆకుచుట్టు పురుగును నివారించుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని ధర్మవరం, శంఖవర ప్పాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో విఎఎలు శేషయ్య, ఖాజాబీ, ఎఇఒ కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎం సయ్యద్ యూసుఫ్‌ఆలీ

ఎపిజిబి బ్యాంకు బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖను ఒంగోలు రీజనల్ మేనేజర్ సయ్యద్ యుసూఫ్ అలీ తనిఖీ చేశారు. బ్యాంకు సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. గ్రామీణ బ్యాంకులను కలిపిన తరువాత ప్రాసెస్ ఫీజు 1శాతం నుండి 0.5 శాతం వరకు తగ్గిందని చెప్పారు. గతంలో రూ.2 లక్షలు ఉన్న లోన్ పరిధిని రూ.3 లక్షలు వరకు పెంచామని చెప్పారు. వ్యవసాయానికి 7.5శాతం వడ్డీతో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 31 పండుగ సీజన్ కనుక బ్యాంకు ఖాతా దారులుకు ఏవిధమైన ప్రాసెస్ ఫీజ్ లేకుండా గృహ, వాహన రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో అమలులో ఉన్న పథకాలు గురించి చిన్న, మధ్య తరగతి, వారికి రైతులకు వివరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ సుధీర్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్, నగదు అధికారి వీరయ్య, ఫీల్డ్ అధికారి ఫయాజ్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ కుమార్ పాల్గొన్నారు.



వ్యవసాయం గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు

వ్యవసాయంపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని ఎడ్లపల్లిలో పిఎం శ్రీ ఆలపాటి వెంకట రామయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ టు విద్యార్థులు అగ్రికల్చర్ ఇంటర్నెట్ షిప్‌లో భాగంగా 10 రోజులు పాటు వ్యవసాయ కార్యాలయంలో వివిధ విషయాలు తెలుసుకు న్నారు. ఎఒ ఆదాంబాబు నేతృత్వంలో పొలం పిలుస్తుందిలో విద్యార్థులు పాల్గొన్నారు. వ్యవసాయం గురించి, వరి పొలాల సంరక్షణ, వాటి దిగుబడి, వివిధ రకాల విత్తనాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఒకేషనల్ ట్రైనర్ పులివర్తి జాన్‌వెస్లీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

నేడు పిఎసిఎస్ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలంలోని దోనేపూడి పిఎసిఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం జరుగుతుందని సొసైటీ సీఈఓ తెలిపారు. సొసైటీ చైర్మన్ వెనిగళ్ళ మహేష్, డైరెక్టర్లు వాకా రెడ్డయ్య, యార్లగడ్డ శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొని సొసైటీ పరిధిలోని రైతులకు రూ.1.50 కోట్ల సిసి రుణాలు అందజేస్తారని తెలిపారు.



చైర్మన్ వి మహేష్

2 వరకు ప్రత్యేక పారిశుధ్యం

ప్రజాశక్తి - అద్దంకి

స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. సఫాయి మిత్ర, స్వచ్చత సివిర్ (మెడికల్ కాంప్)ను మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిభిరంలో పిహెచ్, నాన్ పిహెచ్ వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బలరామిరెడ్డి పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

- ప్రజలతో మర్యాదగా ప్రవర్తించండి
- మీడియాలో వస్తున్న సమస్యలపై తక్షణం స్పందించాలి
- అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులతో అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉద్యోగులు, అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోనని హెచ్చరించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో రెవెన్యూ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోరుకున్న చోటకు పోస్టింగ్ వచ్చింది కదా... ఇక ఫరవాలేదులే అనుకుని ప్రజలతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించబోనన్నారు. సమస్యలు పరిష్కారమవు తాయనే ఆశతో వస్తున్న ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని దిశానిర్దేశం చేశారు. 'మీ కోసం' కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో ఎక్కువగా రెవెన్యూ సంబంధిత అంశాలవే ఉంటున్నాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో జిల్లాలోని అధికార యంత్రాంగం అదే దక్షతతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న టాప్ -10 అంశాలకు సంబంధించిన వివరాలను ఎల్లవేళలా అధికారులు తమ టేబుల్ పై ఉంచుకొని, వాటికి సంబంధించిన పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రజలు ప్రస్తావించిన, మీడియాలో వస్తున్న సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి బి. చినఓబులేసు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య, ఆరోగ్యంపై సమాన దృష్టి

- వెనకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిల్లలకు మెరుగైన విద్యతో పాటు వారి ఆరోగ్యంపై సమాన దష్టి పెట్టాలని కలెక్టర్ పి.రాజాబాబు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పాఠశాల, జూనియర్ కళాశాలల స్థితిగతులు, విద్యాసంబంధ విషయాలపై మంగళవారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ప్రజలకు తాగునీరు తన ప్రాధాన్యత అంశాలని పునరుద్ఘాటించారు. కేవలం రెగ్యులర్ విధులకే పరిమితం కాకుండా, స్థానికంగా ఉన్న ఆయా సమస్యలు పరిష్కరించి మెరుగైన ఫలితాలు రాబట్టేలా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ కేటగిరీల వారీగా ఉన్న పాఠశాలలు, కళాశాల వివరాలను డిఇఒ ఎ.కిరణ్ కుమార్, ఆర్ఐఒ ఆంజనేయులు కలెక్టర్‌కు వివరించారు. పై తరగతులకు విద్యార్థులు ప్రమోట్ అవుతున్న/చేరుతున్న తీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం, విద్యాహక్కు చట్టం అమలవుతున్న తీరును వారు తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఆరోగ్య పరిస్థితిని, ముఖ్యంగా బాలికలు ఏ విధంగా మెరుగుపరచుకోవాలో టీచర్లతో ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యాపరంగా వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా దష్టి పెట్టి వారి గ్రేడ్ మెరుగుపడేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ప్రవర్తించాల్సిన తీరు - నేరాలకు పాల్పడితే చట్టపరంగా ఎదుర్కోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ విద్యా శాఖాధికారులు, ఏపిఈడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు, పలువురు ఎంఈఓలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. సోషల్ మీడియా లో కించపరిచే విధంగా పోస్టులు చేసిన వారిని బాపట్ల జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసి నోటీసులు జారీ చేశారు. వ్యక్తులను కించపరుస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన ఇరువురిని అద్దంకి, వేమూరు పోలీసులు అరెస్ట్ చేసి నోటీసులు జారీ చేశారు. ఇతరులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన కల్లం హరికృష్ణ రెడ్డిని, ఫోటోలు మార్ఫింగ్ చేసి అసభ్యకర రీతిలో సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టినందుకు వేమూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో అనంతపురం జిల్లా బెలిగుప్పం మండలం నక్కపల్లి గ్రామానికి చెందిన ఉప్పిలి సంజీవరెడ్డిలను సంబంధిత పోలీసు అధికారులు అరెస్ట్ చేసి నోటీసులను జారీ చేశారు.

బ్లాక్ బర్లీ సాగు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేసినా, విత్తనాలు సరఫరా చేసినా, విక్రయించినా, సహకరించిన వారిపై పకడ్బందీగా కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. అన్ని జిల్లాల సంయుక్త కలెక్టర్లు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ శాఖ అధికారులతో మంగళవారం రాజధాని అమరావతి నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. నర్సరీలలోనైనా బ్లాక్ బర్లీ పొగ నారు వేస్తే కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ చెప్పారు. జీవో నెంబర్ 740 పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు సమర్థంగా పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా స్థాయి కమిటీలో ఉండాలని చెప్పారు. డివిజన్ స్థాయిలో ఆర్డిఓ, డిఎస్పి, వ్యవసాయ శాఖ ఏడి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ కమిటీలో ఉంటారని చెప్పారు. అలాగే మండల స్థాయిలో తహసీల్దార్, ఎస్ఐ, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు కమిటీలో సభ్యులుగా ఉంటారన్నారు. పొగాకుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు చేయాలన్నారు. కొనుగోలులో పొగాకు తేమ శాతం 20 కంటే తగ్గకుండా చూసుకోవాలన్నారు. కమిటీలు సమర్థంగా పనిచేస్తేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో 13,600 టన్నుల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని ఢిల్లీరావు చెప్పారు. 8,057 మంది రైతుల నుంచి 12,614 టన్నుల పొగాకును కొనుగోలు చేశామన్నారు. మరో ఒక వెయ్యి టన్నులు పొగాకును కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం సూచన మేరకు ఆయా కంపెనీలు 20 వేల టన్నుల పొగాకును కొనుగోలు చేశాయని వివరించారు. మరోసారి ఇలాంటివి పునరావతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారిణి అన్నపూర్ణ, మార్క్ ఫెడ్ మేనేజర్ కరుణశ్రీ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఒడా ఛైర్మన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


కలెక్టర్‌తో రియాజ్

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలిసిన షేక్ రియాజ్ కలెక్టర్ రాజాబాబును ఘనంగా సత్కరించారు.


నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

దాసరి మినుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆసియా చెస్ ఛాంపియన్, ప్రకాశం జిల్లా ధృవ తార దాసరి మిను 25వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు ఘన నివాళులు అర్పించారు. తొలుత దాసరి మిను స్వగ్రామం టంగుటూరు మండలం కొణి జేడు గ్రామంలోని మిను ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనం తరం స్కూల్ విద్యార్థులు గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. తరువాత ఒంగోలులో మంగళవారం దాసరి మిను ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు దాసరి ధనుంజయ, రాణి కుమారి కుటుంబ సభ్యులు ఒంగోలు పివిఆర్ స్కూల్ వద్ద ఉన్న దాసరి మిను కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దాసరి కోటేశ్వరరావు, పల్లవి, వంశీ కృష్ణ, కోటయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి..

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఎస్సీ ఎస్టీ సెల్, కమ్యూనికేషన్, ఇన్ వార్డ్ అవుట్ వార్డ్, పిజి ఆర్ఎస్ సెల్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ తది తర విభాగాలను మంగళవారం ఎస్పీ తనిఖీ చేశారు. ఒక్కొక్క విభాగాలలో విధులు నిర్వ హిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి తెలుసుకుని మెరుగైన పనితీరు కోసం సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి బాలమురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

శిక్షణా కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్


మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యమని ఒం గోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంక టేశ్వరరావు తెలిపారు. అందులో భాగంగా మండల లెవల్లో ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో వార్డు కార్యదర్శులకు మంగళవారం నాడు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక స్థిరపడిన టాప్ 10 శాతం కుటుంబాలు మార్గదర్శకులుగా ఉంటూ.. అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటం.. ఆ కుటుంబాల కనీస అవసరాలు ఏ విధంగా తీర్చాలి.? అందులో మార్గదర్శికి, బంగారు కుటుంబానికి సమన్వయకర్తలుగా సచివాల యం సిబ్బంది ఎలా పని చేయాలి.? అనే విషయాలను సిబ్బందికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ అప్లికేషన్ ఏ విధంగా ఉపయోగించాలి.. బంగారు కుటుంబానికి-మారదర్శికి మధ్య జరిగే అన్ని వివరాలు ఫొటో మరియు డాక్యుమెంట్ రూపంలో రికార్డు చేయడంలో సచివాలయ సిబ్బంది ప్రముఖ పాత్ర వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రసూల్, గౌస్ బాషా, శ్రీధర్ , శివశంకర్, భాగ్యలక్ష్మి మిగతా సచివాలయ ఉద్యోగులందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో పి4 అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవీంద్ర పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్


కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తయారీలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛతాహి సేవ, ఈకెవైసి, తల్లికి వందనం, మన మిత్ర, సచివాలయ సేవలు, డోర్ టు డోర్ చెత్త సేకరణ వంటి అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో వీక్షణ సమా వేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండేలా అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు పని చేయాలన్న ఆలోచనలతో ఉండాలని, చేసిన పనికి సంబంధించి నిజమైన రిపోర్ట్ ఇవ్వాలన్నారు. జిల్లాలో స్వచ్ఛత హి సేవ పై ప్రతిరోజూ కలెక్టర్ జిల్లాలో పర్య టించడం జరుగుతుందని, జిల్లా లో ఉన్న బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి మున్సిపాలిటీలకు అవార్డులు సాధించేలా మున్సిపల్ కమిషనర్లు పనిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛత స్కూల్, స్వచ్ఛత కళాశాలలు, స్వచ్ఛత అంగన్వాడీ కేంద్రాలు, స్వచ్ఛత ఆసుపత్రులు, స్వచ్ఛత ఆర్‌టిసి బస్టాండ్‌లు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ వసతిగృహాలు, స్వచ్ఛత పరిశ్ర మలు తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమా లకు సంబంధించి షెడ్యూల్ తయారుచేయాలని డిపిఓను ఆదేశిం చారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా అక్టోబర్ 2న జిల్లాలకు అవార్డులు ప్రకటిం చడం జరుగుతుందన్నారు. అందులో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండేలా అధికారులు ఈ వారం రోజుల్లో పనిచేయాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా జ్యూట్ బ్యాగులను వాడుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఎంపీడీవోలు పంచాయతీ సెక్టార్ల వారీగా స్వచ్ఛతాహి సేవ పై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 25 న జిల్లాలో ఎక్ దిన్ ఎక్ గంట ఎక్ సాత్ సేవా కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఓడిఎఫ్ సంబంధించి 52 శాతం పూర్తి అయిందని, ఇంకా దీనిపై ఎంపీడీవోలు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. వీక్షణ సమావేశంలో డిపిఓ ప్రభాకరరావు, సిపిఓ ఎ.ఎస్.రాజు, డియాల్‌డి ఓ.విజయలక్ష్మి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.